## రాజ్యాంగ మౌలిక స్వరూపం:

⇒ 1973 లో కేశవానంద భారతి కేసులో సుప్రీంకోర్టు తీర్పుద్వారా ఈ సిద్ధాంతంను ప్రతిపాదించారు.

⇒ భారత రాజ్యాంగాన్ని సవరించే అధికారం పార్లమెంటుకున్నప్పటికి మౌలిక స్వరూపాన్ని సవరించే అధికారం లేదని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది.

⇒ 'రాజ్యాంగ మౌలిక స్వరూపం' అనే భావనకు సుప్రీంకోర్టు నిర్వచనం ఇవ్వలేదు.

⇒ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్. S.M. సిక్రి ప్రవేశికలోని సార్వభౌమాధికారం, ప్రజాస్వామ్యం, గణతంత్ర వ్యవస్థ, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం మొ॥వి మౌలిక స్వరూప పరిధిలోకి వస్తాయని తమ తీర్పులో పేర్కొన్నారు.

⇒ రాజ్‌నారాయణ్ Vs ఇందిరాగాంధీ, మినర్వామిల్ కేసు, LIC of India కేసు మరియు S.R. బొమ్మై కేసులలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులననుసరించి రాజ్యాంగ మౌలిక స్వరూపంలో ఈ క్రింది అంశాలు భాగమని భావించవచ్చు.

- సార్వభౌమాధికారం
- ప్రజాస్వామ్యం
- లౌకిక స్వభావం
- పార్లమెంటరీ ప్రభుత్వం
- ప్రాథమిక హక్కులు
- స్వేచ్ఛ
- సమానత్వం
- సంక్షేమ స్వభావం
- సమాఖ్య విధానం
- గణతంత్ర రాజ్యం మొ॥వి.

vyoma.net

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD 500 020
Call: 9704138226

## ఏక పౌరసత్వం:

⇒ భారత దేశం ఏక పౌరసత్వాన్ని ప్రసాదించినది.

⇒ పౌరసత్వ భావనను మనదేశం బ్రిటన్ నుండి గ్రహించినది.

⇒ 2004 లో 16 దేశాలలో నివసిస్తున్న ప్రవాస భారతీయులకు మనదేశంలో ద్వంద్వ పౌరసత్వాన్ని కల్పించారు.

⇒ ద్వంద్వ పౌరసత్వం గలవారు కేవలం పౌరహక్కులు, ప్రాథమిక హక్కులు మాత్రమే ఇవ్వబడతాయి. అనగా వారికి రాజకీయ హక్కులుండవు.

⇒ రాజకీయ హక్కులు లేనివారిని పూర్తిస్థాయి పౌరులుగా పరిగణించలేము. అందువలన మనది ఏకపౌరసత్వంగానే భావించవచ్చును. 37

## ఏకీకృత న్యాయవ్యవస్థ (సమీకృత న్యాయవ్యవస్థ):

⇒ మనదేశం అనుసరించే న్యాయవ్యవస్థ నిర్మాణం "ఏకీకృత న్యాయవ్యవస్థ".

⇒ న్యాయవ్యవస్థ నిర్మాణాన్ని మనదేశం బ్రిటన్ నుండి గ్రహించినది. ఒకే రాజ్యాంగాన్ని అమలుపరిచే క్రమంలో ఉన్నత న్యాయస్థానాలు దిగువ న్యాయస్థానాలపై అదుపు కలిగి ఉంటాయి. ఉన్నత న్యాయస్థానాలు జారీచేసే ఆదేశాన్ని దిగువ న్యాయస్థానాలు తప్పనిసరిగా అమలుపరచవలసి ఉంటుంది.

⇒ న్యాయమూర్తుల నియామకంలో ఉన్నత న్యాయస్థానాలను సంప్రదించవలసి ఉంటుంది.

⇒ అమెరికాలో మాదిరిగా మనదేశంలో కేంద్ర, రాష్ట్ర రాజ్యాంగాలు వేర్వేరుగాను, న్యాయవ్యవస్థలు వేర్వేరుగా ఉండుటకు అవకాశం లేదు.

vyoma.net

CITY XEROX
1-10-237/A/1, Ashoknagar,
HYDERABAD-500 020.
Cell : 9704138226